
# ఆదిలాబాద్-మంచిర్యాల



తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



బుధవారం 02
అక్టోబర్ 2024 , పేజీలు 09


# వయోవృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత



**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,01అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

వయోవృద్ధుల సంక్షేమం, పోషణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా? అనిత, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం, పోషణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వృద్ధులు తమ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదురొన్న అనుభవంతో తమ పిల్లలు ఎలాంటి బాధలకు గురి కావద్దనే మంచి ఉద్దేశ్యంతో జాగ్రత్తలు చెపుతారని, వారికి భవిష్యత్తు అందించేందుకు కృషి చేస్తారని అన్నారు. ఎన్నో త్యాగాలు, అనుభవాలతో నిరంతరం కుటుంబ సంక్షేమాన్ని ఆకాంక్షించే వృద్ధుల పోషణ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.

తరువాయి5లో

## ఘనంగా వయో వృద్ధుల దినోత్సవం



2లో




## వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**

**నిర్మల్,01అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

వయో వృద్ధుల సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా, శిశు, దివ్యంగులు, వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ టి ఆర్ మైదానం నుండి పెన్షనర్ భవన్ వరకు నిర్వహించిన ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, తల్లిదండ్రులు, వయోవృద్ధులపై గౌరవంగా ఉండాలని, నిర్లక్ష్యం వ్యవహరించరాదని, వారిని ప్రేమ, ఆప్యాయలతో చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. వృద్దులకు నష్టం జరిగినా, అన్యాయం, నిరాధారణకు గురి అయినా అధికారులను లేదా టోల్ ప్రి నెంబర్ 14567 ను సంప్రదించాలని అన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వృద్ధుల స్థిర, చర, రక్షణ, మెయింటెనెన్స్ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వృద్ధులకు వారి హక్కులు, చట్టలపై పూర్తిగా అవగాహన కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షుడు ఎం సి లింగన్న, వివిధ మండలాల సి డి పి వో లు, రిటైర్డ్ ఉద్యోగులు, సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పురపాలక శాఖ కార్యదర్శి దాన కిషోర్, పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహన్, విద్యుత్ నిర్వహణ కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాల శాఖల అధికారులతో తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, ఉడా ఏర్పాటు, అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన, 2 పడక గదుల ఇండ్ల కేటాయింపు, భారీ




వర్షాల వలన దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు, చెరువుల మరమ్మత్తు పనులు, ఖరీఫ్ వరి దాన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

తరువాయి...5లో

## జిల్లాలో సెంట్రోల్ డ్రగ్ స్టోర్ పనులను వేగవంతం చేయాలి..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,01అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ప్రజల సౌకర్యార్థం సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల సమీపంలో చేపట్టిన మందుల నిల్వ కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల నిల్వ కేంద్రంలో హైదరాబాద్ నుండి వచ్చిన మందులను నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. మందుల నిల్వ కేంద్రం నుండి మంచిర్యాల,బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్లలోని ప్రభుత్వ ఆసుపత్రులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంతకు ముందు ఆదిలాబాద్ జిల్లా నుండి మందులు సరఫరా జరిగేదని, ప్రజల సౌకర్యార్థం స్థానికంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వయో వృద్ధుల దినోత్సవం

**- మహిళా శిశు సంక్షేమశాఖ కార్యాలయంలో వృద్ధులకు సంబంధించిన సమస్యల పై టోల్ ఫ్రీ నెంబర్ 14567 కాల్ చేయవచ్చు.**

**ఆదిలాబాదు,అక్టోబర్01,సూర్య మేజర్ న్యూస్**



అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం జడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో జిల్లా పాలనాధికారి రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని అదనపు ఎస్పీ సురేందర్, జిల్లా సమైఖ్య అధ్యక్షులు డాక్టర్ దేవిదాస్ దేశ్ పాండేలతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 1న నిర్వహించుకోవడం జరుగుతుందని, పెద్దల పట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహారశైలిని పరిగణనలోకి తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో ఈ సమస్యను చర్చించి వృద్ధుల దినోత్సవాన్ని జరుపుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తించడం జరిగిందని అన్నారు.వయో వృద్ధులకు సంబంధించిన చట్టాల పై అవగాహన కలిగివుండాలని, వయో వృద్ధులను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ మండలం, డివిజన్ స్థాయిలో, గ్రామ స్థాయిలో వయో వృద్ధుల చట్టాల పై అవగాహన కల్పించాలని, అలాగే క్వార్టర్లీ రివ్యూ మీటింగ్ లు ఏర్పాటు చేసి వారికున్న సందేహాలు, సమస్యల పై నివృత్తి చేయాలనీ అన్నారు.వారంలో ఒకరోజు సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్నారు.వెల్ నెస్ సెంటర్లలో కావలసిన అన్ని సదుపాయాలు సమకూర్చడం కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హెల్త్ క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు.సీనియర్ సిటిజన్స్ హియరింగ్ కొరకు కలెక్టర్ ఛాంబర్‌కి రావడం ఇబ్బందికరంగా ఉన్నందున ఇకనుండి కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేయడం, వయో వృద్ధుల గౌరవానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అదనపు ఎస్పీ సురేందర్ మాట్లాడుతూ అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలో నివసిస్తున్న ఒంటరి సీనియర్ సిటిజన్స్ వివరాలు ఇవ్వాలని, పోలీస్ తరుపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వయో వృద్ధుల అధ్యక్షులు,మెంబర్లు తమ అభిప్రాయాలను తెలియజేశారు.అంతకు ముందు ఏర్పాటు చేసిన ఈసీజీ, మెడికల్ క్యాంపులు సందర్శించారు.ఈ సందర్భంగా వయో వృద్ధులను శాలువా, మెమోంటోలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్, ఆర్డిఓ.వినోద్ కుమార్ , డిడబ్ల్యూఓ. సబిత, డిఆర్డిఓ. సాయన్న, అదనపు డిహెచ్ఎంఓ.సాధన, వయోవృద్ధుల జిల్లా సమైఖ్య అధ్యక్షులు డాక్టర్ దేవిదాస్ దేశ్ పాండే, జనరల్ సెక్రటరీ రాంకులకర్ణి, డాక్టర్ సుధాకర్ సీనియర్ మెంబర్, కె.శివన్న, పల్ల సత్యనారాయణ, ఎన్. కిషన్. సిడిపిఓ.లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం డీఈగా హరి భువన్ కుమార్

**నిర్మల్ అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణ మున్సిపల్ కార్యాలయం డీఈగా హరి భువన్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజులను మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ చైర్మన్ వారికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో కౌన్సిలర్లు రమణ, పోశెట్టి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.



## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

**కౌటాల, 01 అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కౌటాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందంచే పొదుపు చేయడంలో పాటించే మెళుకువలు, సామాజిక భద్రత పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంక్ నిర్వహణ శాఖ అధికారి రమేష్ మాట్లాడుతు ఆధార్ అనుసంధానం చేసుకుని వేలిముద్రల సహాయంతో



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిఎస్పి సెంటర్ల ద్వారా లావాదేవీలు చేసుకోవాలని,డిజిటల్ లావాదేవీలు జరిపేవారు తమ యొక్క పాస్వర్డ్ ను ఎవరికీ తెలియజేయకూడదని తెలిపారు. పంట రుణాలను సంవత్సరములోపు చెల్లిస్తే ఏడు శాతం వడ్డీ ఉంటుందని,లేనిచో 12.50% నుండి 13% వరకు వడ్డీ రేటు ఉంటుందన్నారు. రైతులందరూ రుణాలను సకాలంలో చెల్లించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు సకాలంలో రుణాలను తీసుకుని నెలసరి సక్రమంగా కట్టాలని, బ్యాంకు ద్వారా లభించే రుణాన్ని మహిళ సంఘాలు వినియోగించుకోవాలని తెలిపారు. అధిక వడ్డీ ఆశ చూపి మోసగించే వ్యక్తుల బారిన పడకుండా జాగ్రత వహించాలనీ, మి ఆదాయాన్ని బ్యాంకులలో భద్రపరుస్తే సురక్షితంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సియేస్పి ప్రకాష్, ఉప సర్పంచ్ చాప్లే లాంచు, ఎంపీటీసీ సంతోష్, పంచాయతీ సెక్రటరీ తిరుపతి, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**నిర్మల్ అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలను నిర్మల్ పట్టణంలోని ఆదర్శనగర్ ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రంగురంగుల దుస్తులు ధరించి సుందరంగా ముస్తాబయి, వివిధ రకాల పూలతో అందంగా పేర్చి తయారుచేసిన బతుకమ్మలను తీసుకువచ్చి, ఒక చోటికి చేర్చి, బతుకమ్మ పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు అందరినీ అలరించాయి. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను భావితరాల విద్యార్థులు సైతం కొనసాగే విధంగా బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





### కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో

## బతుకమ్మ సంబరాలు

**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 1 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో కృష్ణవేణి స్కూల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు అందరూ వివిధ రకాల సంప్రదాయ దుస్తులు ధరించి తంగేడు పూలు మరియు గుణకపులతో బతుకమ్మలను సంప్రదాయపరంగా అలంకరించి పాఠశాల ఆవరణలో బతుకమ్మ



పాటలతో కోలాటం వేస్తూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి రమేష్ నూకియా అంజుమ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ యొక్క కీర్తి ప్రతిష్టను కొనియాడారు. ఈ కార్యక్రమానికి విజయవంతంగా నిర్వహించిన



ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాల్లు రమణ గౌడ్ ఏ రమేష్ వానిత మేడం శరంజన మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులందరికీ పాఠశాల డైరెక్టర్ గాండ్ల శ్రీనివాస్ అభినందించారు.

## బొడ్డెమ్మ బతుక్కమ్మ పండుగా మన సంస్కృతి సాంప్రదాయాలు కాదు

**- ఆదివాసీ గిరిజన గ్రామాల్లో యువకులు మహిళలు యువతులు దండారి కోలాటం పాటలతో ఆడాలి సంప్రదాయంతో ముందుకు సాగాలి - తుండు దెబ్బ మండల అధ్యక్షుడు కుమరం యాదవ్ రావ్**

**సిరికొండ సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

బొడ్డెమ్మ బతుక్కమ్మ పండుగ మన సంస్కృతి సంప్రదాయం కాదని ఆదివాసీ యువకులు మహిళలు యువతులు దండారి కోలాటం పాట పాడుకుంటూ నృత్యం చేస్తూ ఆడాలని తుండు దెబ్బ మండల అధ్యక్షుడు కుమరం యాదవ్ రావు అన్నారు ఆదివారం అయినా ఒక్క ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ



నెలలో దసరా దీపావళి దండారి కోలాటం ఆడాలి దయచేసి టీవీలు సెల్ ఫోన్ ఎక్కువ చేస్తున్నారు యువకులు మహిళలు యువతులు సమాజ పెద్దలు ఆలోచన చేయాలి మహిళలు సహకారం చేయాలి మన సంస్కృతి సంప్రదాయం కనుమరుగయ్యే అవకాశం ఉంది డిజె సౌండ్ లో అర్థం లేని పాటలకి చాల గ్రామాలలో సంప్రదాయనికి విరుద్దంగా ప్రోషాహిస్తున్నారు దీన్ని వివిధ రాయి సెంటర్ సార్మేడిలు వివిధ గ్రామ పటేల్లు యువత యువతి అందరి ఆలోచన చేయండి దయచేసి మన సంప్రదాయం మనం కాపాడాలి ఇది అందరి బాధ్యత మేధావులు మీకు పాదాభివందానలు కానీ సరైన సమయం లో సరైన నిర్ణయం చేయండి కట్టుబట్లు ఉంటే ఆదివాసీ సమాజానికి గౌరవం చర్చ జరగాలి సమాచారం ఇవ్వాలి అందరూ ముందుకు సాగాలి మనం గోండి సంస్కృతి సాంప్రదాయం ప్రకారము సాగాలి అన్నారు.

## నేటి నుంచి ప్రారంభం

# కానున్న బతుకమ్మ వేడుకలు

**జన్నారం, అక్టోబర్ 01, సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ బిడ్డలు సంబరంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచే పండుగ వేళ. తొమ్మిది రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా ఊరు వాడ ఎక్కడ చూసినా సందడే. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఈ



**బతుకమ్మ వద్ద ఆడుతున్న మహిళలు (ఫైల్),పొడవైన బతుకమ్మ వద్ద చిన్నారులు**

బతుకమ్మ వేడుకలలో పాల్గొంటారు. ముచ్చటగా ముస్తాబై బతుకమ్మలు తయారుచేసి అంతా కలిసి ఆడిపాడుతారు. ఈ ఏడాది బతుకమ్మ పండుగ అక్టోబర్ 2 నుంచి 10వ తేదీ వరకు జరుపుకోనున్నారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ మహాలయ అమావాస్య రోజు ప్రారంభమవుతుంది. 3న అటుకుల బతుకమ్మ, 4న ముద్దపప్పు బతుకమ్మ, 5న నానే బియ్యం బతుకమ్మ, 6న అట్ల బతుకమ్మ, 7న అలిగిన బతుకమ్మ ఈరోజు అమ్మవారికి నైవేద్యం సమర్పించరు. 8న వేపకాయల బతుకమ్మ, 9న వెన్నముద్దల బతుకమ్మ, చివరిగా 10న సద్దుల బతుకమ్మ. ఈరోజు బతుకమ్మలను గడిచిన రోజుల కన్నా పెద్ద పరిమాణంలో తయారు చేస్తారు. జన్నారం మండలంలో గల 29 గ్రామపంచాయతీలలో బతుకమ్మ ఆడే పాడే స్థలాల్లో అన్ని ఏర్పాట్లు చేయడంలో ఆయా కాలనీవాసులు నిమగ్నమవుతారు. తల్లి బతుకమ్మ, మా బంగారు బతుకమ్మ, అమావాస్య నిన్ను ఆవరిస్తుంది. అతిథిలా స్వాగతమమ్మా,ప్రకృతి ఒడిలోకి నిన్ను చేర్చుకుంటానంటుంది, రావమ్మా సద్దులు నీకోసం సిద్ధంగా ఉన్నాయి రావమ్మా సద్దుల బతుకమ్మ ఆడపడుచులు నీకోసం ముస్తాబై కూర్చున్నారు, కాదనకమ్మ గౌరమ్మ, పేదింటి వాకిళ్ళ శుభ్రమై కూర్చున్నాయి వచ్చి వాలిపోవమ్మా, నీ రాక కోసం సన్నజాజులు సిన్నబోయి చూస్తున్నాయి. బంతిపూలు నీ మీద బెంగ పెట్టుకున్నాయి. తంగేడు పూలు నీకోసం ఎదురు చూస్తున్నాయి, తరలిరావమ్మా... గునక పువ్వులు నిన్ను గుర్తు చేసుకుంటున్నయ్, తామర పూలు ఆకాశం వైపు నువ్వు వస్తావని ఆశతో చూస్తున్నాయి రావమ్మా బతుకమ్మ. ఏడాదికోసారి వస్తావు ఎందరినో ఉత్సాహ పరుస్తావు, ఆటపాటలతో అలరిస్తావు, అందరితో ఆనందాన్ని పంచుకుంటావు, అంతలోనే తిరిగి వెళ్ళిపోతావు నీ ఆడపడుచులు నీ మీద ఆశతో ఉన్నారు. ఆరోగ్యాన్ని పంచవమ్మా నిన్ను పూజించడానికి సకలజనులు సిద్ధంగా ఉన్నారు. రావమ్మ... రావమ్మ... స్వాగత సుస్వాగతం... బతుకమ్మ తొమ్మిది రోజులపాటు ఆడి పాడిన బతుకమ్మలను ఆయా గ్రామాల సమీపాలలో గల వాగుల వద్ద నిమజ్జనం చేయడానికి ఇప్పటినుంచి ఏర్పాట్లు చేయడంలో సంబంధిత అధికారులు సిద్ధమయ్యారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు - అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు ... రామగుండం సిపి.శ్రీనివాస్

**మంచిర్యాల ప్రతినిధి,01అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య



పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

### డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్‌ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించామని, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని సిపి అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు,విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన జిల్లా క్రీడాకారులు



**నిర్మల్ అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**
ఇటీవల నిర్మల్ జిల్లాలో జూనియర్ బేస్ బాల్ బాల బాలికల ఛాంపియన్షిప్ రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జిల్లా తరఫున సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థి మమత, జామ్ సోషల్ వెల్ఫేర్ విద్యార్థి మల్లేశ్వరి, శశాంక్ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారని జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి, నిర్వాహక కార్యదర్శి గంగాధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వీరిని పలువురు అభినందించారు.

## తెలుగు అధ్యాపకులకు పిహెచ్‌డి.పట్టా ప్రదానం

**నిర్మల్ అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**
చించోలి ఎక్స్ రోడ్డు వద్ద గల మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్న డా.పురుషోత్తం, డా.విజయ్కు అరుదైన గౌరవం దక్కింది. యూనివర్సిటీ ఆఫ్ హైదరబాద్ లో పి హెచ్ డి పూర్తి చేసిన వీరికి మంగళవారం



తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందంవీరికి అభినందనలు తెలిపారు.

## ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు.



**మంచిర్యాల టౌన్,అక్టోబర్ 1,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్లో ఆల్ ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ పండగ దసరా పండగ విశిష్టతలను ఉపాధ్యాయులు వివరించారు.తెలంగాణ రాష్ట్రంలో బతకమ్మ పండగ,దసరా పండగ ప్రాధాన్యతను ప్రతి ఒక్క విద్యార్థి తెలుసుకోవాలని సూచించారు.పాఠశాల చైర్మన్ నరేందర్ రెడ్డి విద్యార్థినీ,విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థినులు, ఉపాధ్యాయురాలు బతుకమ్మ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కాగజ్ నగర్ టౌన్,01అక్టోబర్:సూర్య మేజర్ న్యూస్**
కాగజ్నగర్ పట్టణంలోని పెట్రోల్ పంప్ ఏరియాలో గల ప్రజా లైఫ్ కేర్ ఆస్పత్రిలో ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో 40 మంది హాజరుకాగా వీరిలో 30 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారీగా ఆపరేషన్లు నిర్వహిస్తామని వైద్య నిపుణులు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ కంటి చూపు మందగించిన వారు కంటి శుక్లాలు ఉన్నవారు కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



# సీజనల్ వ్యాధులను అరికట్టేందుకే డ్రై డే

**ముధోల్:01అక్టోబర్:సూర్య మేజర్ న్యూస్**
సీజనల్ వ్యాధులను అరికట్టేందుకే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని డీపీవో శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో ప లు కాలనీల్లో ఇంటి పరిసరాల పరిశు భ్రతను ఆయన పరిశీలించారు. పలు ఇళ్ల ముందు నీటి నిల్వల ను పరిశీలిం చి పారబోయించారు. ఇం ఢ్ల ముందు ఉన్న డబ్బాలలో నిల్వ నీ టిలో దోమ లు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరా లు సోకి ఇ బ్బందులు పడతారని గ్రామస్తులకు సూచించారు.ఇంటి పరిసరాలలో దో మలు, ఈగలు వాలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ఎప్పటి కప్పుడు శానిటైజర్ చేయాలని పంచా యతీ కార్యదర్శి అమితా కు సూచిం చారు.అదేవిధంగా



గ్రామం లో కిరాణా దుకాణాలు లైసెన్స్ లను ప్రతి సంవ త్సరం రెన్యువల్ చేసుకోవాలని అన్నా రు.అదే విధంగా గ్రామంలో ఇంటి ని ర్మాణం అనుమతి తప్పనిసరి గా తీ సుకోవాలన్నారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి అమిత, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

### బ్రిలియంట్ మోడల్ స్కూల్ లో

# బతుకమ్మ సంబరాలు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ సిసిసిలోని బ్రిలియంట్ మోడల్ హై స్కూల్లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా, చైర్మన్ బ్రిలియంట్ మోడల్ స్కూల్, సిరిపురం సత్యనారాయణ, ఇంచార్జ్ సారిక మాట్లాడుతూ, బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రంలోని ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి, జరుపుకుంటామని అన్నారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా నిలిచేది బతుకమ్మ పండుగ,




తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది అని అన్నారు. తెలంగాణ ఆడపడుచులు అందరూ సంబరంగా జరుపుకునే ఈ వేడుక, బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సంస్కృతిక వారసత్వాని, ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ అని, తొమ్మిది రోజులపాటు ఆడి పాడి గౌరీదేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి, తెలంగాణకు ప్రత్యేకమైన పూల సంబరం ఈ బతుకమ్మ పండుగ అని అన్నారు. అలాగే తీరొక పూలతో ఈ బతుకమ్మ పేర్చి ఆడపడుచులు అందరూ ఒకే చోట చేరి, అందరూ కలిసి చప్పట్లతో ఆడుకుంటారు అని అన్నారు. విద్యార్థులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక

**కాసిపేట, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్ :**



తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాలల అండర్ 14 ఫుట్ బాల్ పోటీలకు కాసిపేట జడ్పీ ఉన్నత పాఠశాల 7వ తరగతి విద్యార్థి బానోత్ విష్ణు ఎంపికైనట్లు హెచ్ఎం మామిడిపెల్లి సాంబమూర్తి తెలిపారు. పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మందమర్రి మండలం బొక్కలగుట్ట లోని హెవన్ ఆఫ్ హెూప్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. మంగళవారం హెచ్ఎంతో పాటు, వ్యాయామ ఉపాధ్యాయుడు భుక్య రాజన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విష్ణును అభినందించారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలి.డిఆర్డిఓ దత్తారాం.

**వాంకిడి అక్టోబర్ 1సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణానికి తీవ్ర నష్టం కల్పిస్తున్న ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని డిఆర్డిఓ దత్తారాం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, లెక్చరర్లతో కలిసి కళాశాల ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యం, పారిశుధ్యం పరిసరాల పరిశుభ్రత పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పర్యావరణ పరిరక్షణలలో తమ భాగ్యచలం గుర్తు చేస్తూ, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బదిలీ వెళుతున్న ఉపాధ్యాయురాలుకు సన్మానం

**లక్షెట్టిపేట,అక్టోబర్.1.సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రంగపేట. గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో, పని చేసి బదిలీ పై వెళ్తున్న టీచర్ లావణ్యను డా. బి. ఆర్. అంబేద్కర్ వారసుల కాలనీ, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగిందిలి, లావణ్య టీచర్. .ఎంతో మంది పిల్లకు ఉన్నతమైన విద్యను అందించి , పిల్లలు పోటీ పరీక్షలలు ఎంపికైయే విదంగా పిల్లలకు బోధన అందించి పిల్లలకు చదువు కోసం ఎంతగానో కృషి చేసినారు వారు పిల్లలకు చేసిన చేవ ఎన్నటికీ గ్రామ ప్రజలు మర్చిపోలేరు, అనంతరం కల్పన . టీచర్ కు.స్వాగతం పలికి వారిని సన్మానించడంలి జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. తిరుపతి, అంబేద్కర్ జిల్లా కమిటీ నాయకులు చిప్పకుర్తి నారాయణ, మండల నాయకులు తోటపల్లి మహేందర్,తోటపల్లి



సతీష్,కోడిజుట్టు స్వామి,కలమడుగు సిసింద్రీ, కోడిజుట్టు శివ,కలమడుగు శ్రీకాంత్, బిరుదుల అక్షయ్, మంతెన ప్రతిప్, దాసరి గోవర్ధన్ .టీచర్స్, పేరెంట్స్ పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**ఇచ్చోడ అక్టోబర్ 01 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని కోకస్ మన్నూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.తెలంగాణలో సంస్కృతి, సంప్రదాయాలు దాదాపు అన్ని ప్రకృతితో ముడిపడి ఉంటాయి. అలాంటివాటిలో బొడ్డెమ్మ పండుగ ఒకటి. బతుకమ్మ,బోనాల పండుగలు ఎంత విశిష్టమైనవో.. బొడ్డెమ్మకు కూడా అంతే ప్రాధన్యత ఉందని బొడ్డె అంటే చిన్న అని అర్ధం వస్తుందని,బొడ్డెమ్మ అంటే చిన్న పిల్ల అనే అర్థంతో ఈ పండుగ జరుపుకొంటామని మహిళలు కలసికట్టుగా ప్రశాంతత వాతావరణం లో నిర్వహించుకునే పండగ బతుకమ్మ పండుగ .ఇది కూడా మట్టి,ప్రకృతి తో.. పూలతో సంబంధం ఉన్న పండుగ అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి కొని ఆడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ సంబరాలు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ లోని శ్రీ నెక్స్ట్ జెన్ స్కూల్ లో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బండారి మమత బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులను పాల్గొన్నారు.




## వాసవి పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు



**నిర్మల్ అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని వాసవి కిడ్స్ మరియు వాసవి ఉన్నత పాఠశాలల్లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తీరొక్క పువ్వులను తీసుకు వచ్చి బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు రంగుల వినీలాకాశంలో వాసవి ప్రాంగణమంతా కోలాటంతో విద్యార్థుల, ఉపాధ్యాయుల స్టెప్పులతో మారు మ్రోగింది. అటుపిమ్మట సభా ప్రాంగణంలో వాసవి ప్రిన్సిపాల్ ఎం . రాజ్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ లాగ విద్యార్థుల జీవితాలు కూడ ఆనందంలో రంగుల మయం కావాలని చెబుతూ ఏస్థాయిలో ఉన్న మన సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను మరిచి పోవద్దని విద్యార్థులకు హితవు పలికారు. భావి తరాలకు మన సంస్కృతిని తెలియ పరచడానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఓ ప్రకటనలో తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో వాసవి విద్యాసంస్థల కరస్పాండెంట్ పోతారెడ్డి, సెక్రటరీ జగదీష్ రెడ్డి ప్రిన్సిపాల్స్ఎం . రాజ్ కుమార్ , శ్రీమతి సుహాసిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోని విజయవంతం చేశారు.

### ప్రభుత్వ. ఆదర్శ డిగ్రీ కళాశాలలో

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**లక్షెట్టిపేట,అక్టోబర్01,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఐక్యుఏసి కళా సాంస్కృతిక విభాగం మహిళా సాధికరతా విభాగాల సంయుక్త అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తీరొక్క రకాల పూవులను తీసుకువచ్చి మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు బతుకమ్మలను తయారు చేశారు. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా చప్పట్లు కొడుతూ బతుకమ్మ పాటలు పాడి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సంతోష్ మహాత్మ గారు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ సంప్రదాయంగా వస్తున్న ఒక గొప్ప సంస్కృతి అని కొనియాడారు. బతుకమ్మలో తెలంగాణ పల్లె జీవితం కనిపిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ ప్రాధాన్యత మరువలేనిది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శంకరయ్య తెలుగు విభాగం అధ్యక్షులు కల్చరల్ కో ఆర్డినేటర్ డా. తన్నీరు సురేష్ ఐక్యుఏసి కో ఆర్డినేటర్ ప్రేమలత అధ్యాపకులు తిరుపతి, సంతోష్, నాగేశ్వర్, చంద్రశేఖర్ రాజ్ కుమార్, కవిత మల్లన్న సంధ్యారా,ణి , స్వప్న శ్రీనివాస్,మహేశ్ కుమార్, నాగేందర్, బోధనేతర సిబ్బంది మల్లారెడ్డి శ్రీనివాస్ శంకర్ వెంకటేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# వయోవృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి..

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని





సెప్టెంబర్ 25 నుండి 30వ తేదీ వరకు జిల్లాలో వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవ నియమావళి అమలు చేయడం జరిగిందని తెలిపారు. వృద్ధాశ్రమాలు, డే కేర్ సెంటర్లలో వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, వాకతాన్ ర్యాలీ, తల్లిదండ్రుల పోషణ చట్టం-2007, ఆరోగ్య సంరక్షణపై అవగాహన సదస్సు, అంగన్వాడీ కేంద్రాలలో, పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం-2007, వయోవృద్ధుల హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నం. 14567పై అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, పోషణ-సంరక్షణ చట్టంపై వృద్ధులు అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం వయోవృద్ధులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త సౌజన్య, డి.సి.పి.ఓ. ఆనంద్, సి.డి.పి.ఓ.లు, పోషణ్ అభియాన్, ఉమెన్ హబ్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది

## రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి..

ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అధికార యంత్రాంగం సమన్వయంతో అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషిచేసి అర్హత గల లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నియోజకవర్గానికి రెండు గ్రామాల చొప్పున తెలంగాణ డిజిటల్ ఫ్యామిలీ కార్డుల సర్వేకు పైలెట్ ప్రాజెక్టుగా రెండు గ్రామాలను ఎంపిక చేసి సర్వే చేసేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, సర్వేలో ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం చేపట్టిన ఎల్. ఆర్. ఎస్. పథకం క్రింద జిల్లాలో 7 వేల 698 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తు పై రెవెన్యూ, పంచాయితీ రాజ్, మున్సిపాలిటీ, ఇరిగేషన్ అధికారుల




సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం జరుగుతుందని, త్వరలో ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరి ధాన్యం కొరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించినందున, సన్న రకం వడ్లు, దొడ్డు రకం వడ్లు కొనుగోలు కొరకు వేరువేరు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను అధికారుల సమన్వయంతో జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్లు భుజంగరావు, అంజయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ వినోద్ కుమార్, జన్మదిన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**కాసిపేట, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులతో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ బీరుకూరి ప్రవీణ్ బాబు అన్నారు. కాసిపేట మండలంలోని కేజీబీవీ, తెలంగాణ మోడల్ స్కూల్ లలో మంగళవారం జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలతో పాటు అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జవహర్ బాల్ మంచ్ పనిచేస్తుందన్నారు. మంచిర్యాల లోని హెల్త్ కేర్ ఆసుపత్రి నేత్రుత్వంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో ముఖ్య అతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వేముల కృష్ణ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ జవహర్ బాల్ మంచ్ ఇది కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఇది దేశంలోని 7 సంవత్సరాల వయస్సు నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలతో ఈ సంస్థ పనిచేస్తోందని, ఈ నాటి పిల్లలే రేపటి పౌరులగా రూపాంతరం చెందుతారు కాబట్టి ఆనాడే జవహర్ లాల్ నెహ్రూ పిల్లలతో ప్రేమగా వారినీ ఆదరించేవారని , వారి అడుగుజాడల్లో నడవడానికి ఈ సంస్థ పనిచేస్తోందని, అలాగే ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ,గాంధీ కుటుంబం గాంధీ కుటుంబం ఈ దేశానికి చేసిన సేవలు ఎన్నో ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, భిన్నత్వంలో ఏకత్వం, వ్యవస్థలను బలోపేతం చేస్తే ఈ రోజు ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను నాశనం చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ఆంజనేయులు, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు.

**వాంకిడి అక్టోబర్ 1,సూర్య మేజర్ న్యూస్.**

దసరా సెలవుల్లో నేపథ్యంలో మండలంలోని గ్లోబల్ మీడియ



ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే బాక్సులు ఏర్పాటు చేసుకొని పాటలపై డ్యాన్సులు చేశారు. విద్యార్థులతో కలిసి టీచర్లు కూడా బతుకమ్మ ఆడుతూ పిల్లల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎండి తఫీన్, ఉపాధ్యాయ సిబ్బంది రామ్ చందర్, రాధాకృష్ణ చారి, ఉజ్వల, నికిత, అశు, సాయిస్తా, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**బోథ్, సెప్టెంబర్ 28,సూర్య మేజర్ న్యూస్**

మనుష్యులను చంపగలరేమో కానీ వారిలో ఉండే ఆశయాలను కాదు అని చాటి చెప్పిన వీరుడు.. ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు భరతమాత ప్రియపుత్రుడు భగత్ సింగ్ ఈ పేరు వింటే చాలు యావత్ భారతీయుల రక్తం గర్వంతో ఉప్పొంగుతుంది. ఆయన ఆశయాలు, ఆలోచనలు, ఆవేశం ఎంతోమంది యువతలో స్ఫూర్తి నింపింది. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయిన వీరుడు. భగత్ సింగ్.. మండే అగ్ని గోళం. జ్వలించే నిప్పుకణిక. రెపరెపలాడే విప్లవ పతాక. భగత్ సింగ్ పేరు వింటేనే ప్రతి భారతీయుడి రోమాలు నిక్కబొడుచుకుంటాయి. ఆయనను స్ఫూర్తిగా తీసుకుంటూ ఆయన 114 వ జయంతి. వేడుకలను గణంగా సాకేర గ్రామం లోని విష్ణు యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జాదవ్ పవన్, మాజీ సర్పంచ్ రమేష్ మాజీ ఉపసర్పంచ్ బిక్కులాల్ మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది...

## జై హింద్ జై భారత్ ఇంక్విలాబ్ జిందాబాద్!
## భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తాం- ఏఐఎస్ఎఫ్

బోథ్:భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా, ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ సెప్టెంబర్ 22, 2024న జరిగిన భగత్ సింగ్ టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అర్హులైన అభ్యర్థులను సత్కరించడానికి అవార్డు ప్రదానోత్సవాన్ని నిర్వహించింది. సెప్టెంబర్ 28 ఎంపికైన అభ్యర్థులకు బహుమతులను, స్కాలర్‌షిప్‌లను అతిథులు పోటీ పరీక్షల నిపుణులు రమణ గౌడ్, బి. గవర్దన్, జె.శ్రీకాంత్ షాకీర్ సమక్షంలో పంపిణీ చేసింది. భగత్ సింగ్ ధైర్యానికి, త్యాగానికి, దేశభక్తికి ప్రతీక. భారతదేశ స్వాతంత్ర్యం కోసం అతని అచంచలమైన నిబద్ధత తరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంది. మనం ఆయన జయంతిని జరుపుకుంటున్నప్పుడు, "వ్యక్తులను చంపడం చాలా సులభం, కానీ మీరు ఆలోచనలను చంపలేరు. ఏఐఎస్ఎఫ్ యువ మనస్సులను పెంపొందించడానికి, సామాజిక మార్పు కోసం ఒక శక్తివంతమైన సాధనంగా విద్యను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. భగత్ సింగ్ టాలెంట్ టెస్ట్ ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది, దీనికి అద్భుతమైన స్పందన వచ్చింది ఈ పరీక్షలో అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు, ఎంపికైన అభ్యర్థులకు వారి విద్యా నైపుణ్యానికి గుర్తింపుగా బహుమతులు, స్కాలర్‌షిప్‌లు అందించబడ్డాయి. ఈ అవార్డు ప్రదానోత్సవం లో జిల్లా అధ్యక్షుడు సుమేర్ పాషా మండలాధ్యక్షుడు మున్సిఫ్ సిరిపురం దాస్,గోదావరి, భోజన్న, ఎల్ నరేష్, కార్తీక్, శ్రీనివాస్, విజయ్ విద్యార్థులు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
బుధవారం 02 అక్టోబర్ 2024

# ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది

రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**మంచిర్యాల ప్రతినిధి,01అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పురపాలక శాఖ కార్యదర్శి దాన కిషోర్, పౌరసరఫరాల కమీషనర్ డి.ఎస్.చౌహన్, విద్యుత్ నిర్వహణ కార్యదర్శి అరవిందుకుమార్, ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాల శాఖల అధికారులతో తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే, ఉడా ఏర్పాటు, అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన, 2 పడక గదుల ఇండ్ల కేటాయింపు, భారీ వర్షాల వలన దెబ్బతిన్న ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులు, చెరువుల మరమ్మత్తు పనులు, ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, పథకాల అమలుపై అధికార యంత్రాంగం సమన్వయంతో కృషిచేసి అర్హత గల లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామాలలో తెలంగాణ డిజిటల్ ఫ్యామిలీ కార్డుల సర్వేను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని సర్వే చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో 55 వేల 392 దరఖాస్తులు వచ్చాయని, 1 వేయి 74 దరఖాస్తులు తిరస్కరించగా 2 వేల 230 దరఖాస్తుల సంబంధిత భూములు నిషేధిత ప్రాంతాలలో ఉన్నాయని, 987 దరఖాస్తులను పరిష్కరించి ఆమోదించడం జరిగిందని తెలిపారు. ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరి ధాన్యం కొరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని, సన్న వడ్లకు ప్రభుత్వం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించినందున, సన్న రకం వడ్లు, దొడ్డు రకం వడ్ల కొనుగోలు కొరకు వేరువేరు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను అధికారుల



సమన్వయంతో జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ఫ్యామిటీ డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమం కొరకు మంచిర్యాల డివిజన్కు రాజస్వ మండల అధికారి వి. రాములు, బెల్లంపల్లి డివిజన్కు రాజస్వ మండల అధికారి హరికృష్ణ, చెన్నూర్ డివిజన్కు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతిలను నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, సమర్థవంతమైన సర్వే కొరకు ఏర్పాటు చేసిన బృందాల సభ్యులకు తగు శిక్షణ అందించి ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు రాములు, హరికృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణ అధికారి గణపతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తలమడుగు పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



**తలమడుగు అక్టోబర్ 1 సూర్య మెజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర పండుగ అమ్మలక్కలంత ఆడపడుచులంతా కలిసిమెలిసి ఎంతో భక్తి శ్రద్ధలతో కోలాటాలతో ఆటపాటలతో జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ అని మండల విద్యాశాఖ అధికారి వెంకట్ రావు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అంగరంగ వైభవంగా విద్యార్థుల నూతన వస్త్రాలు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలను పాఠశాలలో ఘనంగా ఆటపాటలతో సాంస్కృతిక నృత్యాలు చేస్తూ ఎంతో ఘనంగా జరుపుకున్నారు.వారు మాట్లాడుతూ దసరా నవరాత్రులు మరియు బతకమ్మ సంబరాల కొరకు తెలంగాణ ప్రభుత్వం అక్టోబర్ 2 నుండి 14 వరకు 13 రోజులు ప్రభుత్వ పాఠశాలకు సెలవు ప్రకటించిన నేపథ్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను పాఠశాలలో ఆనంద ఉత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయురాలు చంద్రమ్మ,సుమలత,స్వప్న,సౌందర్య తోపాటు పాఠశాల హెచ్.ఎం. జి.వెంకట్ రావ్ ఉపాధ్యాయులు వినోద్ రెడ్డి, వెంకటేశ్వర్, మురళీధర్,రాకేష్,రవీంద్రకుమార్,నగేష్, నర్సయ్య, అతఉల్లఖాన్,శ్రీనివాస్, సంతోష్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసుల సూచనలు



**కాసిపేట ,**
**అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

దసరా సెలవుల నేపథ్యంలో ఊర్లకు వెళ్ళే వారికి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి పలు సూచనలు చేశారు.గ్రామాలలోని ,పట్టణాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని,కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలని సూచించారు.చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టినట్లు, పగలు,రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

### ఐ ఎన్ టి యు సి ఎప్పుడు

## కార్మికుల పక్షమే

### ... జెట్టి శంకర్ రావు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఐఎన్టీయూసీ ఎప్పుడు, కార్మికుల పక్షమే ఉంటుందని, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు జెట్టి శంకర్ రావు మంగళవారం ఆర్కే 7 గనిలో ఉదయం 7 గంటలకు జరిగిన బాయి బాట కార్యక్రమంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం 20 9 2024 నాడు లాభాల బాట ప్రకటించిన తర్వాత, టిఆర్ఎస్ పార్టీ, టి బి జే కే ఎస్, ఇతర సంఘాలు కలిసి, కాంగ్రెస్ ప్రభుత్వం ను, కార్మికులను మోసం చేసిందంటూ, నల్ల బ్యాడ్జీలు పెట్టడం, కార్మికులను తప్పుదారి పట్టించడం, విడ్డూరంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదన్నారు. సింగరేణి కార్మికుల కొరకు కాంగ్రెస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టిందని, ఆరు కొత్త భూగర్భ ఘనులు త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, అన్నారు. సింగరేణి సంస్థ ద్వారా ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్, సిమెంట్ కంపెనీలు స్థాపించడం ద్వారా 2025 26 సంవత్సరం నాటికి ఉద్యోగాలు కల్పిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ అనునిత్యం కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి, మినిమం వేజెస్ చైర్మన్ గా, సింగరేణి కార్మికుల హక్కులు కాంట్రాక్టు కార్మిక హక్కులు కాపాడడానికి కృషి చేస్తున్నారని, కావున కార్మికులు ఇతర సంఘాల వారికి కల్లబొల్లి మాటలు నమ్మొద్దని, కాంగ్రెస్ ప్రభుత్వంలో, కార్మికులకు మంచి జరుగుతుందని, ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు కలవేణి శ్యామ్, జాతీయ సమితి సభ్యులు భీమ్ రావు, ఐ ఎన్ టి యు సి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ లు కార్యకర్తలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆశావర్కర్లకు పనిభారం తగ్గించాలి



**నేరడిగొండ అక్టోబర్1 సూర్య మేజర్ న్యూస్**

చాలీచాలని వేతనాలపై పని చేస్తున్న ఆశావర్కర్లకు పనిభారం పెంచడం సమంజసం కాదని మండల ఆశావర్కర్ల బిఆర్టీ యూనియన్ సభ్యులు పేర్కొన్నారు.మంగళవారం రోజున మండలంలోని పలు గ్రామాల్లో పని చేస్తున్న ఆశావర్కర్లు కలసి వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని మండల పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ కు మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ జాబ్ చార్టు ప్రకారమే పని కల్పించాలని,వేతనాన్ని మించిన లేనిపోని భారం మాపై మొప్పకూడదని కోరారు.గైడెలైన్స్ ప్రకారం అదనంగా చేయిస్తున్న పనులకు ప్రత్యేక పారితోషకం ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ బిఆర్ టి యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికులకు

## పిపిఈ కిట్లు పంపిణీ

**శ్రీరాంపూర్, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో, స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమములో భాగంగా మంగళవారం మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్, నస్పూర్ మున్సిపాలిటీ లో పని చేస్తున్న పారిశుద్య కార్మికులకు పి పి ఈ కిట్స్ లను పంపిణీ చేశారు.



# రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు..జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతనిధి,01అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్ :**

రక్తదానం చేయడం ద్వారా అత్యవసర సమయాలలో రక్తం అవసరం ఉన్న వారికి అందించి ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎం- కన్వెన్షన్ హాల్లో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా లయన క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి ప్రోగ్రామ్ అధికారి డాఎం అనిత, లయన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సమయాలు, గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో అవసరమైన రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా శరీరంలో నూతన రక్తం పెంపొంది మరింత ఆరోగ్యంగా ఉంటారని, రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. లయన్స్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ-మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహించి మరింత మంది ప్రాణాలు కాపాడుతూ ప్రజా సంక్షేమంలో ముందుండాలని అన్నారు. రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయడం మరింత మందికి స్ఫూర్తిదాయకమని అన్నారు. మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని 75 యూనిట్లు అందించడం అభినందనీయమని, ప్రజా సంక్షేమంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ముందుండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంతో పాటు అవయవ దానం చేసి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.డి. ప్రోగ్రామ్ అధికారి డా. ప్రసాద్, బెల్లంపల్లి ఉప వైద్యాధికారి డా. సుధాకర్ నాయక్,లయన్స్ క్లబ్ ప్రతినిధులు మధుసూదన్రెడ్డి, వాలేటి శ్రీనివాస్రావు, గోనె శ్యాంసుందర్రావు, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్రెడ్డి, జిల్లా కార్యదర్శి చందూరి మహేందర్, ఎడ్ల కిషన్, శంకర్వర్మ, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

వయోవృద్ధుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన



కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని, వయోవృద్ధులు కుటుంబ సంక్షేమం కోసం ఎల్లప్పుడు తపన పడుతూ ఉంటారని, వారి పోషణ, సంరక్షణ మన అందరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం వయవృద్ధుల సంక్షేమం కోసం పటిష్టమైన చట్టాలు తీసుకురావడం జరిగిందని, వారి సంక్షేమం, పోషణ పట్ల నిర్లక్ష్యం వహించిన కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వయోవృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ముఖ్యంగా వయోవృద్ధుడు తాము పుట్టి పెరిగిన ప్రాంతాలలో ఉండేందుకు ఇష్టపడతారని, వృద్ధులు తమ సమస్యలపై నేరుగా తనను కలవవచ్చని తెలిపారు. కాగజ్ నగర్లో వృద్ధాశ్రమం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,వయోవృద్ధుల మానవత్వము,త్యాగం, అనుభవం ఆవితరాలకు తెలియజేయాలని అన్నారు.అనంతరం వయోవృద్ధులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బానోత్ దత్తారాం, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాచర్ల బుచ్చమ్మ, కార్యదర్శి లక్ష్మీనారాయణ, వయోవృద్ధులు, అంగన్వాడి ఉపాధ్యాయులు, సి.డి.పి.ఓ.లు,సూపర్వైజర్లు, సఖి సిబ్బంది, సాధికారత కేంద్రం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు

**కుబీర్,అక్టోబర్ 01,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని మాలేగాం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మల్ని పేర్చి నృత్యాలు,కోలాటాలు ప్రదర్శిస్తూ బతుకమ్మలను సమీపంలో ఉన్న వాగులో నిమజ్జనం చేశారు. ఇందులో ప్రధానోపాధ్యాయులు అనురథ్ ఉపాధ్యాయులు రజిత,సరిత, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

**భైంసా రూరల్లో**

భైంసా మండలంలోని హంపోలి (కె) ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మల్ని పేర్చి నృత్యాలు,కోలాటాలు ప్రదర్శిస్తూ బతుకమ్మలను సమీపంలో ఉన్న వాగులో నిమజ్జనం చేశారు.ఇందులో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,ఉపాధ్యాయులు ముత్యం,భైంసా మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి అశోక్,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



### ఆల్ఫోన్సా పాఠశాలలో

## ముందస్తు బతుకమ్మ వేడుకలు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 01, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ పట్టణంలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆల్ఫోన్సా పాఠశాలలో బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చారు.పాఠశాల ఆవరణలో విద్యార్థినిలు రంగురంగుల దుస్తులు ధరించి బతుకమ్మ,డీజే పాటలకు నృత్యాలు చేశారు.తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభంభించేలా నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ బెస్సి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా రాష్ట్ర సంప్రదాయాన్ని గౌరవిస్తూ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కులమతాలకతీతంగా బతుకమ్మ వేడుకలను పాఠశాలలో నిర్వహించుకోవడం జరిగిందని,విద్యార్థులకు అన్ని పండుగల పైన అవగాహన కల్పించడమే తమ ముఖ్య ఉద్దేశమని అన్నారు.పట్టణ ప్రజలందరికీ ముందస్తుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ జీనా రోస్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## తిరుమల తిరుపతి లడ్డు పవిత్రను దెబ్బతీసినటువంటి వారిని కఠినంగా శిక్షించాలి !

### - హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 01, సూర్య మేజర్ న్యూస్**

హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో అర్చక బ్రాహ్మణ పురోహితుల ప్రోత్బలంతో మంగళవార నాడు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ నెయ్యి అపవిత్రతను వ్యతిరేకిస్తూ మంగళవారం రోజున రామకృష్ణాపూర్ మున్సిపాలిటీలోని వెంకటేశ్వర టెంపుల్ లో నిరసన ప్రదర్శన చేపట్టి అనంతరం ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది, హిందూ చైతన్య వేదిక సభ్యులు మాట్లాడుతూ.. తిరుమల లడ్డును కల్తీ చేయడం తీవ్రమైన దుర్గా దుర్మార్గమైన చర్య గడిచిన ఐదేళ్ల ప్రభుత్వంలో ఎన్నో అక్రమాలు జరిగాయి చెప్పడానికి కూడా వీరు లేనటువంటి పదార్థాలు పంది కొవ్వు చేప నూనె గో కొవ్వు ఇలాంటి పదార్థాలు కలిపి ఒక పథకం ప్రకారం కల్తీ చేయడం జరిగింది. పూర్తిగా తిరుమలలోని అన్యమత ఉద్యోగస్తుల వల్లే ఈ యొక్క కల్తీ వారికి సాధ్యమైంది తిరుమలలో అన్యమత దివాసులను వెంటనే తొలగించాలని కూడా పురోహిత సంఘం డిమాండ్ చేస్తుంది. దేవాదాయ శాఖను రెండు రాష్ట్రాలలో తొలగించాలి. స్వామీజీలతో పీఠాధిపతులతో ఆధ్యాత్మికవేత్తలతో కూడిన ధార్మిక పరిషత్ ను ఏర్పాటు చేయాలి. వివిధ దేవాలయంలో ఉన్నటువంటి వాణిజ్య సముదాయాలను హిందువులకే కేటాయించాలి. హిందువుల ఆరాధ్య దైవమైన గోమాతను జాతీయ ప్రాణిగా గుర్తించాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్, రామకృష్ణ, రాజేంద్ర, పురుషోత్తం, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి వేముల రమేశ్. హరిప్రసాద్,అశోక్,శ్రీనివాస్,పుల్లయ్య,స్వామి,నాగరాజు,నరేష్ ,నరసయ్య,శేఖర్,స్వాతి,మౌనిక,స్వరూప,వనజ,కావ్య ,శైలజ .ఆంకర్ మంజుల,సత్తమ్మ విద్యారాణి వినోద తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు కార్మికుల వివరాలు పంపడంలో నిర్లక్ష్యం వహిస్తే స్థానిక అధికారులే బాధ్యత వహించాలి

### - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. దూలం శ్రీనివాస్, బి. మధు

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 01, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం 2023–24 లో వచ్చిన లాభాల్లో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్ 5000/- రూపాయలు ఇవ్వాలని నిర్ణయం చేయడం జరిగింది. ఈ లాభాల బోనస్ 5000 రూపాయలు పంచడానికి అసలు సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వివరాలను ఈనెల 28వ తేదీ వరకు పంపించాలని సింగరేణి యాజమాన్యం సర్కులర్ రూపంలో అన్ని డివిజన్ల అధికారులకు పంపించడం



జరిగింది. గడువు ముగిసి 2 రోజులు పూర్తి అయింది. అనేక మంది అధికారులు వివరాలను పంపించినప్పటికి ఇంకా కొంత మంది నేటి వరకు కాంట్రాక్టు కార్మికుల వివరాలను పంపలేదు. దీనితో తిరిగి కార్పోరేట్ అధికారులు ఈరోజు సాయంత్రం 5 గంటలవరకు పూర్తి వివరాలు పంపించాలని యాజమాన్యం మరో సర్క్యులర్ను కూడా విడుదల చేయాల్సి వచ్చింది.మైన్ లల్లో ఇతర డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పూర్తి వివరాలను పంపడంలో కొంతమంది కిందిస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేది స్పష్టంగా కనిపిస్తుంది.దీని మూలంగా కార్మికులకు నష్టం జరిగే పరిస్థితులు కూడా ఏర్పడుతాయి. అధికారులు ఇప్పటికైనా కాంట్రాక్టు కార్మికుల వివరాలు పంపించడంలో భాధ్యత వహించకపోతే, జరగబోయే పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా డిమాండ్ చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ పత్రిక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండుగ

### - శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు - ప్రిన్సిపాల్ ఏ నవీన్ కుమార్

**మందమర్రి టౌన్, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక, ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని చాటే పూల వేడుక బతుకమ్మ పండుగ అని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్ అన్నారు. మందమర్రి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి, పిల్లలతో కలిసి బతుకమ్మ పాటలకు కోలాటాలతో నృత్యాలు చేస్తూ తెలంగాణ బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్ మాట్లాడుతూ గుమ్మడి పూలు, తంగడిపూలు, రక రకాల పూలతో బతుకమ్మను పేర్చి, మధ్యలో గౌరీ దేవిని పెట్టి బతుకమ్మను అమ్మవారి స్వరూపంగా భావించి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీగా వస్తుందని, మన సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకి తెలియజేయాలని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బతుకమ్మ తెలంగాణలో చారిత్రాత్మకమైన పండుగ అని, కాకతీయుల కాలంలో జరిగిన యదార్ధ గాథ ఆధారంగా బతుకమ్మ పండుగ ఆచరణలోకి వచ్చిందని తెలిపారు. తొమ్మిది రోజుల పాటు మహిళలు మాత్రమే జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, మహిళలను ఒక చోటికి చేర్చి, ఆరోగ్యం, ఆనందాన్ని అందించే పండుగ అని తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం ఎం రాజు, ఏజెడ్ఏసి నాగరాజు లు పాఠశాల ప్రిన్సిపల్ ఏ నవీన్ కుమార్, డీన్ ఎండి ఇలియాజ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఎర్ర సంపత్, ప్రైమరీ ఇంచార్జ్ సునీత, పాఠశాల ఉపాధ్యాయుల బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీలు, మహిళా ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేడుకగా ప్రపంచ వృద్ధుల దినోత్సవం

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 01, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా




నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్, విశ్రాంత కార్మికులు లక్కాకుల రాజయ్య,బాబురావులను ఘనంగా సత్కరించారు. అనంతరం టీబీఎస్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ... కుటుంబ సంక్షేమానికి సర్వశక్తులు ధారపోసి తుది దశలో వృద్ధులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, కన్న బిడ్డలు వారిని సరిగ్గా పట్టించుకోవడంలేదని, కన్న బిడ్డలు, సమీప బంధువులు వృద్ధులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఆరుగురు వృద్ధుల్లో ఒకరు శారీరక, మానసిక, ఆర్థిక, లైంగిక వేధింపులకు గురి అవుతున్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని అన్నారు.వృద్ధుల సంఖ్య పెరిగే కొద్దీ, ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందని, తద్వారా దేశాభివృద్ధి సైతం కొంటుపడుతుందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం, భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అందుకోసం ప్రత్యేక చట్టాలు అమలు చేయాలన్నారు. దీంతోపాటు సరైన వైద్య చికిత్సలు, కౌన్సిలింగ్ అందించడంపై పాలకులు దృష్టి సారించాలి. ప్రధానంగా వృద్ధుల కోసం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జాతీయ అవార్డు గ్రహీత కొమ్ము శ్రీనివాస్, సంఘం జిల్లా సభ్యులు మాదుగుల కుమార్, లవ కుమార్, వలస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి

**మందమర్రి టౌన్, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

విద్య చాలా విలువైనదని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవ (ఫేర్ వెల్) పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులకు మాట్లాడుతూ విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని వాటిని సాధించే దిశగా శ్రమించాలని, జీవిత ప్రయాణంలో క్రమశిక్షణ అనేది మనల్ని విజయం వైపు నడిపించే దిక్సూచి లాంటిదని, సమయ పాలన పాటిస్తూ, ఒత్తిడికి గురి కాకుండా స్వీయ



నియంత్రణ పాటించి లక్ష్య సాధనలో దూసుకు పోవాలని, చదువులో రాణించి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అమీరున్నిసా, జి శ్రీనివాస్, కే చంద్రకళ, ఎం రామయ్య, ఆర్ రాజమల్లు, కే జగన్మోహన్, సిహెచ్ బానేష్, ఎండి వజీర్ అలీ, బి ప్రదీప్, ఈ ప్రభాకర్, కె కోటేశ్వర్, సిహెచ్ సతీష్, శ్రీకాంత్, ఏ అనిత, కళాశాల విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కౌటాల 1అక్టోబర్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ నారాయణ సింగ్ అధ్యక్షతన బతుకమ్మ సంబరాలు మంగళవారం ఘనంగా జరిగాయి... అన్ని రకాల పూలతో బతుకమ్మ లను పేర్చి



మంచి పాటలతో విద్యార్థులు ఉపాధ్యాయులు డ్యాన్స్ లతో ఉత్సాహంగా పాల్గొన్నారు... అందంగా పేర్చిన బతుకమ్మలు లో మొదటి బహుమతి రావుల స్వాతి, రావుల శ్వేత టీం... దక్కించుకోగా, ద్వితీయ బహుమతి విర్గండి మహేశ్వరి, చౌదరి వైష్ణవి టీం దక్కించుకున్నారు... మొత్తం 18 టీమ్స్ వచ్చాయి టీం కు ఇద్దరు పిల్లలు... మిగితా 16 టీమ్స్ కి అందరికీ ప్రోత్సాహక బహుమతులు పద్మశాలి సంఘం కౌటాల మహిళా అధ్యక్షురాలు మార్త చంద్రకళ ప్రధానం చేయడం జరిగింది.మండలం లోని అన్ని పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

### మాటేగాం ప్రభుత్వ పాఠశాలలో

## ముందస్తు బతుకమ్మ సంబరాలు



**భైంసా రూరల్,అక్టోబర్ 01,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మాటేగాం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తీరోక్క పూలతో బతుకమ్మల్ని పేర్చి నృత్యాలు,కోలాటాలు ప్రదర్శిస్తూ బతుకమ్మలను సమీపంలో ఉన్న వాగులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.వి.రమణ రావు,రజని,ఉపాధ్యాయులు భూమేష్,శ్రీనివాస్,అరుణ,తెలుగు ఉపాధ్యాయులు ముజిగి రవి, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ వేడుకలు



**పెంబి, అక్టోబర్ 01,సూఘనంగార్య మేజర్ న్యూస్:**

పెంబి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబురాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలతో విద్యార్థుల నృత్యాలు అలరించాయి.మండల కేంద్రంలోని విజన్ పాఠశాలలో సైతం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ పాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకలలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇటిక్యాల నూతన గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

**పెంబి, అక్టోబర్ 01,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నూతన గ్రామాభివృద్ధి కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మద్దెల మహేందర్, గౌరవ అధ్యక్షులుగా సుంచు ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా సుంచు నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా మీర్జా సమీ బేగ్, కోశాధికారిగా పటేల్ గణేష్, ప్రచార కార్యదర్శులుగా సురేందర్, దేవేందర్, సహాయ కార్యదర్శులుగా వినాయక్, సాబీర్ ఖాన్,రాజేందర్, రాజు,సభ్యులుగా శంకర్, గణేష్, పోషన్న, రాజు, శేఖర్, సోమేష్, తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు కష్ట పడి పని చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు.

## ఈ నెల 2వ తేదీ నుండి జిల్లాలో ప్రత్యేక శిబిరం 4.0
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 01అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 2వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ప్రత్యేక శిబిరం 4.0 నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా సంక్షేమశాఖ అధికారి స్వరూపారాణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, సఖి కేంద్రం సి.ఎ. శ్రీలత, సిబ్బందితో కలిసి శిబిరం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక శిబిరం కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి రోజు ఉదయం 10 గం?లకు కనీసం గంట సమయానికి తగ్గకుండా చేపట్టాలని తెలిపారు. నోడల్ అధికారులు సంబంధిత విభాగాల సమన్వయంతో ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు అమలు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టే ప్రాంతాలను గుర్తించి కార్యచరణ ప్రకారంగా పనులు చేపట్టాలని, శుభ్రతలో భాగంగా చెత్తను డంపింగ్ యార్డులకు తరలించాలని తెలిపారు. సఖి కేంద్రం ద్వారా అందించే సేవలను మహిళలకు, ప్రజలకు తెలియజేయాలని, బాధితులకు ఆశ్రయం కల్పించి తగు న్యాయం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. సఖి కేంద్రంలో బాధిత మహిళలు, యువతులు, బాలికలకు కౌన్సిలింగ్, న్యాయ, పోలీస్ సహాయం, వైద్య సేవలు, తాత్కాలిక వసతి కల్పించడం జరుగుతుందని, మహిళల సంక్షేమం సఖి కేంద్రం సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ల వద్ద మధ్యవర్తి వ్యవస్థ లేకుండా చూడాలి

**ఇంద్రవెల్లి,అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

బ్యాంక్ ల వద్ద మధ్యవర్తి వ్యవస్థ లేకుండా జాగ్రత్తలు తీసుకొని వినియోగదారులు నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ సెడ్మకి ఆనంద్రా వ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో గల తెలంగాణ గ్రామీణ బ్యాంకు సందర్శించి బ్యాంకు మేనేజర్ మధుసూదన్ రెడ్డితో మాట్లాడి రైతుల ఖాతాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల వద్ద మధ్యవర్తి వ్యవస్థ లేకుండా చూసి బ్యాంక్ వినియోగదారులకు ఆర్థికంగా మోసపోకుండా చూడాలన్నారు. బ్యాంక్ ఖాతాదారులు నేరుగా బ్యాంక్ అధికారులకు సంప్రదించే వాతావరణం తీసుకురావాలన్నారు. ఈ ప్రాంత రైతులకు బ్యాంక్ సేవలు , లావాదేవీలపై అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సానుకూలంగా స్పందించి రైతులకు ఏదైనా సమస్యలు వస్తే మధ్యవర్తులకు సంప్రదించకుండా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.వారివెంట తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సోయం రాందాస్ తదితరులు వున్నారు.

## పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**కడెం,అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల కేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం విద్యార్థినిలు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి విద్యార్థినిలు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా నృత్యాల చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలను సైతం పవిత్రంగా కొలిచే ప్రపంచంలోనే అత్యుత్తమ సంస్కృతి భారతీయులదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినీత్,ఉపాధ్యాయులు జిన్సి,రమాదేవి,రాజ లక్ష్మీ,అలేఖ్య,జ్యోతి,కృష్ణవేణి, శ్రీవాణి,జేబ ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పండగ నేపద్యంలో చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్.**

దసరా పండగ నేపద్యంలో తమ సొంత ఊళ్లకు వెళ్ళే వారు తగు జాగ్రత్తలు పాటించాలని, తాళాలు వేసిన గృహాలే లక్ష్యంగా దొంగతనాలు జరిగిన దాఖలాలు ఉన్నాయని, అట్టి అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మందమర్రి సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టామని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు పండగ సెలవులు ఉండడంతో చాలామంది ప్రయాణాలు చేస్తారని, ఇదే అదనుగా భావించి దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, సర్కిల్ పరిధిలోని పట్టణ, గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం శ్రేయస్కరమని, కమ్యూనిటీ సీసీ కెమెరాల కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, సీసీ కెమెరాలతో ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించడం జరిగిందని తెలిపారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలని, అదేవిధంగా బయట గేటు కి తాళం వేయకపోవడం మంచిదని, ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని, ఇంట్లో బంగారం నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్ లో భద్రపరచుకోవడం శ్రేయస్కరమని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. పెంపుడు కుక్కల్ని పెంచుకోవడం మంచిదని, కొత్తగా తమ విధుల గుండా తిరిగే వారి కదలికలపై 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని, పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**చింతలమానేపల్లి, అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో మంగళవారం బతుకమ్మ పండుగను చాలా ఘనంగా నిర్వహించారు. రేపటినుండి దసరా సెలవులు ప్రారంభం కావడంతో గాయత్రి విద్యాలయం ప్రైవేట్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినిలు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో చిందులేస్తూ దాన్సులతో కోలాటం ఏస్తూ ఉత్సాహంతో ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజన వర్గాల యువత అన్ని రంగాల్లో రాణించాలి
### - టీచర్ ఉద్యోగం సాధించిన యువకుడికి ఘన సన్మానం

**ఇంద్రవెల్లి,అక్టోబర్ 1, సూర్య మేజర్ న్యూస్**

బహుజన వర్గాల యువత అన్ని రంగాల్లో రాణించాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్ పేర్కొన్నారు.మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని అంబేద్కర్ భవనంలో సోమవారం వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఓపెన్ క్యాటగిరిలో జిల్లా స్థాయిలో 18వ ర్యాంకు, ఎస్సీ కేటగిరీలో 1 ర్యాంకు సాధించిన మిలిందనగర్ కాలనీ వాసీ దవలే పురుషోత్తంకు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి, అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు.చదువుకు పేదరికం అడ్డుకాదని నిరంతరం శ్రమించే సామర్థ్యం ఉండాలని,ఎన్ని ఒడిదొడుకులు,కష్టాలు వచ్చిన చదువును మధ్యలో ఆపకూడదని పేర్కొన్నారు.మహనీయుడు రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు.ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఉన్నత చదువులు-చదువుకుని తాడిత పీడిత వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించారన్నారు. నేటి యువత ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాంరాజ్,ఉపాధ్యక్షుడు శివాజీ,భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్, మండల అధ్యక్షుడు ఉత్తం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం,నాయకులు రాజవర్ధన్,గౌతం,కచురుబా,లక్ష్మణ్,శివాజీ,సునీల్,భారత్,జీవన్,జితేందర్,అతీష్,రాజు,శక్తి,రాజు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్.ఆర్.ఎస్. పథకం సర్వేను
## సమర్ధవంతంగా నిర్వహించాలి
### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 1 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

అనుమతి లేని లే-అవుట్ల భూముల క్రమబద్ధీకరణ కొరకు చేపట్టిన ఎల్. ఆర్. ఎస్. పథకం సర్వేను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా కలిసి తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇరిగేషన్ ఎ.ఈ., మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం చేపట్టిన ఎల్ ఆర్ ఎస్ పథకం సర్వేను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సర్వేను క్షేత్రస్థాయిలో నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తగు శిక్షణ ఇచ్చి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. క్రమబద్ధీకరణ కోసం అందిన ప్రతి దరఖాస్తును రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో భౌగోళిక పరిస్థితిని పరిశీలించి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీలకు విద్యార్థినుల ఎంపిక.

**తలమడుగు ఆగస్టు 1 సూర్య మేజర్ న్యూస్:**

రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీలు సోమవారం లక్షెట్ పేట లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగాయి. అందులో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల సుంకిడి కి చెందిన నలుగురు అమ్మాయిలు ఆర్. అనూష , పదవ తరగతి, శిరీష 9వ తరగతి భవిష్య, శ్రీలత ఏడవ తరగతి లు పాల్గొనగా అందులో ముగ్గురు అమ్మాయిలు రాష్ట్రస్థాయి పోటీలకి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్, పి.డి జి. నాందేవ్ పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. కాగా ఈనెల 3 నుండి 5వ తేదీ వరకు నారాయణపేటలో రాష్ట్రస్థాయి రెజ్లింగ్ (కుస్తీ) పోటీల్లో ఈ ముగ్గురు అమ్మాయిలు పాల్గొననున్నట్లు పి.డి జి. నాందేవ్ తెలిపారు.

## అక్రమ కట్టడాలను తొలగించాలని
## కలెక్టర్ కు గ్రామస్తుల వినతి పత్రం

**కుబీర్,అక్టోబర్ 01,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామంలోని మైసమ్మ చెరువు కట్ట ఆక్రమణకు గురైందని దానికి ఆనుకొని ఉన్న మురికి కాలువ పై అక్రమంగా రేకుల షెడ్లు నిర్మించుకున్నారని అలా నిర్మించుకోవడం వల్ల వర్షాకాలంలో చెరువులోని నీరు బయటకు వచ్చి మురికి కాలువలో ప్రవహించకుండా కాలువను ఆనుకొని ఉన్న మేదరి ఇండ్లు,ప్రభుత్వ ఆసుపత్రి,పవిత్రమైన శ్రీ విఠలేశ్వర మందిరములోకి వెళ్తున్నాయని పక్కన ఆనుకొని ఉన్న వ్యవసాయ భూములు మొత్తం జలమయం అవుతున్నాయని కాబట్టి వెంటనే అక్రమ కట్టడాలను తొలగించాలని, వడ్డెర కాలనీ నుండి జాంగం,పార్డి కె గ్రామాలకు వెళ్లే దారి కూడా ఆక్రమణకు గురైందని,గ్రామానికి సంబంధించిన కురుమ కుల స్మశానవాటిక కూడా ఆక్రమణకు గురైందని వీటిపై ఎన్నిసార్లు ఎమ్మార్వోకు విన్నవించుకున్న స్పందించడం లేదని వెంటనే కలెక్టర్ స్పందించాలని గ్రామస్తులు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బోయిడి విటల్,పుప్పాల సుభాష్,సాప పండరి,వసంత్,కె.పోతన్న, పి.గంగాధర్,రావుల శ్యామ్,బొప్పు మోనాజీ,కురుమ పోతన్న,సాయిప్రసాద్,దత్తాత్రి,జీవన్ పటేల్,టి.లక్ష్మన్,గుండ్ల దత్తాత్రి,తదితరులు పాల్గొన్నారు.

